# మరీ ఇంత అధ్వానమా..!

నాంపల్లి: రాష్ట్రంలో మున్సిపాలిటీల పరిస్థితి దారుణంగా ఉందని సుపరిపాలన వేదిక అధ్యక్షులు, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రెడ్డెప్పరెడ్డి అన్నారు. రాష్ట్రంలో 39 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లు ఉండగా, అందులో ఎక్కడా వార్డు కమిటీలను ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. కోటికి పైగా జనాభా గల హైదరాబాద్ మహా నగరంలోనే వార్డు కమిటీలను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. శనివారం లక్డీకాపూల్‌లోని సుపరిపాలన వేదిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ డివిజన్లలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక సమస్యలు తెలుస్తాయన్నారు. రహదారుల మరమ్మతు, సీవరేజ్, మంచినీటి సరఫరా, వీధిలైట్లు, పార్కుల సుందరీకరణ, క్రీడా స్థలాల అభివృద్ధి, నాలాల మరమ్మతు తదితర సమస్యలను వార్డు కమిటీల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్‌లో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, కారులో వెళుతుంటే నౌక(షిప్)లో పోతున్నట్లుగా ఉందన్నారు. సుపరిపాలన వేదిక ఉపాధ్యక్షులు రావు చెలికాని మాట్లాడుతూ... దేశంలో 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మున్సిపాలిటీలను ఏర్పాటు చేస్తూ, అందులో స్థానిక సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రానికే అధికారాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకుగాను 2008లో చట్టం–7 ప్రకారం వార్డు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2009–2014 కాలంలో వార్డు కమిటీలను




మాట్లాడుతున్న జస్టిస్ రెడ్డెప్పరెడ్డి

ఏర్పాటు చేసినా ఇవి సరిగ్గా పనిచేయలేదని ఆరోపించారు. అనేక చోట్ల డివిజన్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు తమ పార్టీల కార్యకర్తలు, బంధువులు, అనుకూలమైన వారికి పదవులు కట్టబెడుతున్నారన్నారు. జీహెచ్ఎంసీలో వార్డు కమిటీ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల సంఘమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. సుపరిపాలన వేదిక కార్యదర్శి పద్మనాభరెడ్డి మాట్లాడుతూ... దేశ జనాభాలో ప్రస్తుతం 30 శాతం పట్టణాల్లోనే ఉంటోందన్నారు. తెలంగాణలో 35 శాతం జనాభా పట్టణాల్లో నివాసం ఉండగా హైదరాబాద్‌లో 28 శాతం ఉందన్నారు. 5వేల జనాభాకు మించకుండా ఒక ఏరియా సభను నిర్వహించాలని కోరారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతాయన్నారు. పరిపాలన పారదర్శకంగా, జవాబుదారీతనంగా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.


సాక్షి హైదరాబాద్
Sun, 29 January 2017
epaper.sakshi.com//c/16475660

# పాలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలి

## జీహెచ్ఎంసీలో వార్డు కమిటీ వేయాలి ● సుపరిపాలన వేదిక




సమావేశంలో మాట్లాడుతున్న పద్మనాభరెడ్డి, చిత్రంలో జస్టిస్ రెడప్ప రెడ్డి, డా.రావు చెలికాని

నారాయణగూడ, న్యూస్‌టుడే: నగర పాలనలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని 2008లో తీసుకొచ్చిన 'చట్టం 7'లో పేర్కొనప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని సుపరిపాలన వేదిక వ్యాఖ్యానించింది. శనివారం సుపరిపాలన వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేదిక అధ్యక్షుడు జస్టిస్ రెడ్డప్పరెడ్డి మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఎన్నికల అనంతరం మూడు నెలల్లో నగర పాలక సంస్థలో వార్డు కమిటీలు వేయాల్సి ఉంది. కానీ అలాంటి ప్రయత్నం ఏదీ జరిగినట్లుగా కనిపించడం లేదన్నారు. వార్డు కమిటీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల పరిస్థితులు అధ్వానంగా మారాయన్నారు. కార్యదర్శి ఎం. పద్మనాభరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి వార్డులో 10కి మించకుండా స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు ఉండాలని చట్టం నిర్ణయించిందన్నారు. అయితే ఈ వార్డు కమిటీ సభ్యులను పాలకమండలి నామినేట్ చేస్తుందన్నారు. ఇందులో సేవాభావం ఉన్న పౌరులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రెసిడెంట్ వెల్ఫేర్ సంఘాలు, సామాజిక, సాంస్కృతిక సంస్థల వారికి ఇందులో భాగస్వామ్యం కల్పించాలని ఆ చట్టం చెప్పిందన్నారు. ఈ వార్డు కమిటీ సభ్యులు ప్రతి మూడు నెలలకోసారి సమావేశమై స్థానిక సమస్యలపై చర్చించి, అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకొనే అధికారం ఉంటుందని పేర్కొన్నారు. కానీ గత కమిటీలను పరిశీలిస్తే ఎమ్మెల్యే, కార్పొరేటర్ల బంధువులు, పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చట్టం 7ను పకడ్బందీగా అమలు చేయాలని వేదిక కోరింది. డా.రావు చెలికాని మాట్లాడుతూ.. . వార్డు కమిటీల్లో రాజకీయ జోక్యం తగ్గించి, బాధ్యతల పౌరులకు తగిన విధంగా అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# 'Disclose names of GHMC ward members'

EXPRESS NEWS SERVICE
@ Hyderabad

ALLEGING that majority of the members who are nominated as ward committee members to Greater Hyderabad Municipal Corporation (GHMC) are either party workers or relatives of corporators or MLAs, Forum for Good Governance (FGG) on Saturday demanded that the state government to disclose the names of persons nominated to the WCs.

Addressing a press conference here, FGG president Justice Reddappa Reddy and secretary M Padmanabha Reddy said disclosure of information by GHMC is not being done.

"Because of this, citizens are unaware of what is going on in the corporation. Thus, lack of transparency is the main cause for rampant corruption in GHMC leading to bad civic amenities," the added.

According to them, the FGG had submitted a representation to the state government last month to review the nominations made to the WCs and also wanted the minister for municipal administration to amend the Municipal Act for nominating ward members through State Election Commission (SEC) instead of corporation who are getting succumbed to pressure from the elected representatives to nominate party workers or relatives of corporators or MLAs.

The GHMC Act says for greater participation of civil societies at ward level in decision making, transparency and accountability in working of urban governance. But, in actual implementation of Act, very few members from civil societies are nominated in WCs.